TENDER CARE

Commercial Feature

Syndicate Bank, Ahmedabad organized Housing Loan Mela

Syndicate Bank, Ahmedabad Region organized Housing Loan Mela on 25.07.2018. The meeting was presided over by Shri B L Meena, DGM Ahmedabad and Mr. T V Krishna Rao, AGM, ZO, Mumbai have graced the occasion. Shri B L Meena, DGM had handed-over Housing Loan Sanction letters to 70 customers amounting Rs. 6.93 crores. He addressed the gathering that our Bank is committed towards providing basic banking facilities to the common man. He appealed the customers to download the various mobile applications of Bank which have been launched with the vision of – "Banking at customer's finger tips". Further, he appealed Bank's patrons to help in increasing the bank's customer base.

Smart City campaign rolls out at Gujarat Refinery

Gujarat Refinery Township has been identified to be developed as a Model Smart Township by 2020 in line with Govt. of India Smart City projects. In this direction, led by Executive Director, Mr. Sudhir Kumar, a 21-point action plan towards digitalization, WiFi enablement in township, energy conservation, plastic neutrality, solar energy, rain water harvesting, empowering women with digital literacy, work-life balance and wellness among residents has been initiated. As a take-off, a special campaign was held in the Township featuring first-of-its-kind fusion model of Fitness Sunday with Happy Street and Mini Marathon which witnessed a huge and enthusiastic participation of families of refinery employees and their families including school students. The motive of this campaign was to promote Digital Payments and Smart Living. The idea was also to create an awareness towards physical fitness and wellbeing besides promoting the concept of development of Smart Township amongst the township residents. The Fitness Sunday saw a Mini Marathon of 10, 5 and 2 Kms in the lush green-belt along with other special attractions such as Zumba, Aerobics, Bhangra, Kids games, Rain Run, etc., which was a sight to behold with more than 1000 Gujrefins participating enthusiastically. Executive Director, Mr. Sudhir Kumar flagged-off of the marathon in the presence of CGM (HR), Mr. W R Borbora, President of Health Club of Gujarat Refinery and Convenor of Smart Township, Dr. Prashant Rout, Commandant, CISF, Mr. VK Kakkar, GREM School Trust Head, Mr. Girish Patel, among others. Former Mr. India and Mr. Asia of 1973, Mr. Jahangir Patwa, the guest speaker and Fitness Guru shared his fitness tips to the large audience including key tips for the new generation to choose healthy home cooked food and avoid street food, regular workout to lead disease and stress free life.

Three cadets of SAIL Hockey Academy win scholarship

Three cadets of SAIL Hockey Academy of SAIL, Rourkela Steel Plant (RSP) have been selected by the Sports Authority of India Limited to receive a scholarship under Khelo India Talent Identification Development scheme. They are Innocent Munda, Midfielder, Rajat Minz, Forward and Nabin Kujur, Defender. The cadets were selected on the basis of their performance in the National Coaching Camps. As per this new initiative launched by the Sports Authority of India Limited, Government of India, 734 budding sportspersons from all over the country from various disciplines of sports have been selected to receive the award. Out of the Rs 5 lakh grant given to each cadet per annum, a stipend of Rs 1.2 lakhs for the whole year will be given in cash. The players will be supported for a maximum of eight years. The players will receive skill trainings at Khelo India accredited Academies. It is worth mentioning here that Innocent and Rajat are already getting training at the National Hockey Academy, New Delhi under the SAIL banner.

NEW INDIA ASSURANCE reports 27% growth of Profit After Tax for Q1 2018-19

The New India Assurance Co. Ltd., the market leader in Non-Life business for more than 40 years, has announced its Financial Results for the First Quarter ending 30th June 2018. Performance Overview for Q1 FY 2018-19 compared with Q1 FY 2017-18. ● Market share of 16.8% and continues to be the market leader. ●Indian Gross Direct Premium went up by 12.6% to Rs.6053 crores. ● Global Gross written premium of Rs.6961 crores as against Rs. 6334 crores up by 9.9%. ● Operating profit Rs.229 crores as against Rs.178 crores up by 29%. ● Profit after tax Rs.635 crores from Rs. 499 crores up by 27%. Commenting on the performance, Mr.G.Srinivasan, Chairman Cum Managing Director said, The Company has improved its operating performance during the first quarter. Profit after tax for the first quarter has increased by 27%. The Company expects to improve the operating performance in the coming periods also.

New Director (Marketing), IndianOil

Mr. Gurmeet Singh has taken charge as Director (Marketing), IndianOil - the country's largest commercial enterprise and the top-ranked Indian corporate in Fortune's 'Global 500' listing. Prior to his elevation, Mr. Singh was Executive Director handling the complex and dynamic LPG vertical at IndianOil's Marketing Division Headquarters in Mumbai. A Mechanical Engineer, he joined IndianOil in 1983 as a management trainee. Mr. Singh has handled a variety of portfolios including varied assignments in Project Management, Engineering, Retail Sales and LPG. He brings to the board his expertise as a business head of four geographically and culturally diverse and complex states - viz. Punjab, J&K, Himachal Pradesh and Rajasthan. As State-in-Charge of IndianOil's two largest State Offices, he was responsible for overseeing all POL business including retail, direct sales, LPG, lube sales, operations, project management, planning, HRD, and Information Technology. A hardcore marketing professional, he was responsible for expanding the retail network and increased market share in both assignments

Exim Bank of India Announces the Winner of the BRICS Economic Research Award 2018

Dr. Zheli He was declared the winner of Export-Import Bank of India's (Exim Bank's) BRICS Economic Research Award 2018 for her doctoral thesis titled "Essays on International Trade, Welfare and Inequality", during the 8th Annual BRICS Financial Forum hosted by the Development Bank of Southern Africa, on July 25, 2018, in Cape Town, South Africa. The

Award comprises prize money of Indian Rupees 1.5 million (approximately USD 23,000), a medal and a citation. The Award was presented to the winner by Mr. Frans Baleni, Deputy Chairman, Development Bank of Southern Africa, in the presence of the top officials of the member development banks from BRICS viz Brazilian National Bank for Economic and Social Development (BNDES); Bank for Development and Foreign Economic Affairs of Russia, Vnesheconombank (VEB); and, China Development Bank (CDB). The Exim Bank's occasional paper based on Dr. He's Award winning thesis was also released on the occasion.

ఇంటర్ బోర్డులో ప్రచ్ఛన్నయుద్ధం

• గెస్ట్ ఫ్యాకల్టీ రెన్యువల్‌పై ఒత్తిడి చేస్తున్నారంటున్న కమిషనర్ • అవినీతిని ప్రశ్నించినందుకే బురద జల్లుతున్నారన్న యూనియన్ నేత • ఇరువురి మధ్య రాజుకున్న చిచ్చు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఇంటర్మీడియట్ కమిషనరేట్‌లో కమిషనర్‌కు, లెక్చరర్ల అసోసియేషన్ నేతకు మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతోంది. ప్రస్తుత కమిషనర్ బాధ్యతలు తీసుకు న్న దగ్గర నుంచి వివిధ పనుల కోసం స్వీకరించిన టెండర్లలోనూ, ప్రభుత్వ కాలేజీల్లో కొనుగోలు చేసిన యంత్రపరికరాలు, క్రీడా సామగ్రి తదితర వాటిల్లో అవినీతి అక్రమాలు జరిగాయని, వాటి ని ప్రశ్నిస్తున్నందుకే తనను టార్గెట్ చేసి ఆరోపణలు చేస్తు న్నారని యూనియన్ నేతమధుసూదన్ కమిషనర్‌పై ఆరోపణలు గుప్పించారు. గత ఏడాది గెస్ట్‌ఫ్యాకల్టీలను ఆటోమేటిక్‌గా రెన్యువల్ చేయాలని యూనియన్ నేత తనపై ఒత్తిడి తీసుకొస్తున్నారని కమిషనర్ అశోక్ చెబుతున్నారు. కొంతకాలంగా ఇద్దరి మధ్య వివాదాలు ముదిరిపోయాయని ఉద్యోగులు చెబుతున్నారు. కమిషనర్ నిర్ణయంతో బోర్డుకు నష్టం వస్తుందని యూనియన్ నేత ఆరోపించడం, దానిపై కమిషనర్ సమా ధానం ఇవ్వడం తెలిసిందే. ఇటీవల బోర్డు వెబ్‌సైట్ ఐటీ సేవల వ్యవహారం మరోసారి వివాదానికి దారితీసిందని, ఈ వివాదం మంత్రి దృష్టికి వెళ్లినట్టు తెలుస్తోంది.

పాతవారికి ప్రాధాన్యం ఇస్తాం: కమిషనర్

గెస్ట్‌ఫ్యాకల్టీ కోసం నోటిఫికేషన్ల కాలేజ్ ప్రిన్సిపాల్స్‌ను ఇవ్వాలని ఆదేశించామని ఇంటర్మీడియట్ కమిషనర్ డాక్టర్ అశోక్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 347 జూనియర్ కాలేజీల్లో గెస్ట్‌ఫ్యాకల్టీ అవసరం ఉన్నారని తెలిపారు. వాటిలో ఇప్పటికే 205 కాలేజీల ప్రిన్సిపాళ్లు నోటిఫికేషన్లను జారీ చేశారని సోమవారం కమిషనరేట్‌లో మీడియా సమావేశంలో తెలిపారు. నోటిఫికేషన్ జారీ చేసిన తరువాత దరఖాస్తుల స్వీకరణకు అవకాశం ఇచ్చామన్నారు. 2 రోజుల్లో దరఖాస్తుల పరిశీలన, స్క్రూటీని చేస్తారని మరో 2 రోజుల్లో ఇంటర్వ్యూలు, డెమో క్లాసులతో ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఇప్పటి వరకు గెస్ట్ ఫ్యాకల్టీగా గౌరవవేతనం పొందిన వారికి ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్లు ఇస్తామని, వారికి గెస్ట్ ఫ్యాకల్టీ ఎంపికలో ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ఈ ఏడాది ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ప్రారంభం నుంచే నీట్, జేఈఈ కోచింగ్ క్లాసులను నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రతి జిల్లాలోనూ ఒక సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొదటి సంవత్సరంలో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థుల ఎంపిక ప్రక్రియ ఉంటుందని తెలిపారు. వీరికి రెసిడెన్షియల్ విధానంలో శిక్షణను ఇవ్వనున్నట్టు స్పష్టం చేశారు.

అవకతవకలను అడ్డుకుంటున్నందుకే ఆరోపణలు: జీజేఎల్ఏ అధ్యక్షుడు

ఇంటర్‌బోర్డులో జరుగుతున్న ఆర్థిక అవకతవకలపై తాను ప్రశ్నిస్తున్నందుకే తనపై కమిషనర్ ఆరోపణలు చేస్తున్నారని జీజేఎల్ఏ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి అన్నారు. గెస్ట్‌ఫ్యాకల్టీ రెన్యువల్ అంశాన్ని తాను కొత్తగా చెప్పడం లేదని, గత ఏడాది ఎలా కొనసాగించారో అదే విధానంలో కొనసాగించాలని కోరినట్టు తెలిపారు. ఇప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభం అయి 2 నెలలు పూర్తి అయి మూడో నెలలోకి వస్తున్నందున ఇప్పటి వరకు గెస్ట్‌ఫ్యాకల్టీగా ఉన్న వారికి ప్రైవేటు కాలేజీల్లో ఇప్పుడు ఉద్యోగం దొరకదు కాబట్టి, 1250 కుటుంబాలు రోడ్డునపడకుండా ఉండాలనే ఉద్దేశంతో తాను కమిషనర్‌కు గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ గౌరవాధ్యక్షునిగా విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. కమీషనర్ బాధ్యతలు తీసుకున్న దగ్గర నుంచి చేపట్టిన టెండర్లు, ఇతర పనులు, కొనుగోళ్లు తదితర వాటిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. గెస్టు ఫ్యాకల్టీ నియామకం కోసం కమిషనర్ జారీ చేసిన ఆదేశాల్లో ఎలా నియామకం చేయాలో మార్గదర్శకాలు లేవని, అలాగే అందుకు సంబంధించిన షెడ్యూల్ కూడా స్పష్టంగా లేదని ప్రభుత్వ జూనియర్ కాలేజెస్ ప్రిన్సిపల్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ కుమార్ అన్నారు. అడ్మిషన్ల ప్రక్రియలో గెస్ట్ ఫ్యాకల్టీని ఉపయోగించుకున్నామని, ఇప్పుడు వారిని తీసుకోలేకపోతే తామెలా వారి ముఖం చూడగలమని ప్రశ్నించారు. అలాగే మెరిట్ లిస్టుకు సంబంధించిన మార్గదర్శకాలు ఇవ్వలేదని అన్నారు. గెస్ట్ ఫ్యాకల్టీ ఎంపిక విషయం తమకు సంబంధం లేదని, కానీ తమపై రుద్ది ఒత్తిడి పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కాళేశ్వరం సందర్శించనున్న అసెంబ్లీ మీడియా అడ్వైజరీ కమిటీ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: అసెంబ్లీ మీడియా అడ్వైజరీ కమిటీ ఆగస్టు 11, 12న కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించాలని నిర్ణయం తీసుకుంది. సోమవారం అసెంబ్లీ కమిటి హాల్లో మీడియా అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశంలో స్పీకర్, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి హరీశ్‌రావు అనుమతితో మూడు తీర్మానాలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు టూర్, జర్నలిస్టులకు ఓరియెంటేషన్ క్లాసులు, ఇతర రాష్ట్రాల్లోని అసెంబ్లీ సమావేశాల కార్యకలాపాల తీరు తెన్నులపై అధ్యయనం చేసేందుకు మీడియా కమిటీ సభ్యుల పర్యటన చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఎన్నికైన ఎంఏ మాజిద్, ఉత్తమ జర్నలిస్టుగా పురస్కారం అందుకున్న వై. నాగేశ్వర్‌రావు, వి. భరద్వాజ్‌లను అభినందించారు.

ఎస్సీ నిరుద్యోగులకు వృత్తి శిక్షణ

హైదరాబాద్, ఆంధ్రప్రభ : నిరుద్యోగులైన ఎస్సీ అభ్యర్థులకు వృత్తి శిక్షణ ఇప్పించడం కోసం ఎస్సీ సహకార అభివృద్ధి సంస్థ సోమవారం జాతీయ చిన్న తరహా పరిశ్రమల సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం మేరకు సీఎన్‌సీ ఆపరేటర్, సీఎన్‌సీ ప్రోగ్రామర్, ఎలక్ట్రీషియన్, రిఫ్రిజిరేషన్, ఎయిర్ కండిషనింగ్, వాషింగ్ మిషన్స్ ఫీల్డు ఇంజనీర్, వెల్డింగ్, ఫీల్డు టెక్నిషియన్, ఎలక్ట్రానిక్స్‌లో మాస్టర్ సర్టిఫికెట్ కోర్స్, ఎంఎస్ ఆఫీస్ కోర్సులలో స్వల్ప కాలిక శిక్షణ ఇప్పించడం జరుగుతుంది. ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా, బిఇ, బిటెక్ పూర్తి చేసిన అభ్యర్థులకు కూడా వృత్తి శిక్షణ పొందే అవకాశం ఉంటుంది.

లంబాడాలను ఎస్టీలో చేర్చడంపై ప్రభుత్వానికి సుప్రీం నోటీసు

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : సుగాలీ, లంబాడీ, బంజారాలను ఎస్టీలలో చేర్చడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటీషన్‌పై సుప్రీంకోర్టు తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ కేసును విచారించింది. సుగాలీ, లంబాడీ, బంజారాలను ఎస్టీలలో చేర్చడాన్ని సవాల్ చేస్తూ గొండ్వానా వెల్ఫేర్ సొసైటీ తరుపున హన్మంతరావు సహా పలువురు పిటీషన్లు దాఖలు చేశారు. ఎటువంటి సామాజిక ప్రభావ అధ్యయనం లేకుండా వీరిని ఎస్టీల్లో చేర్చారని వివరించారు. హైదరాబాద్ రాష్ట్రంలో వీరంతా బీసీలుగా ఉన్నారని, మధ్యలో ఏపీ కలిసినందున ఎస్టీలో కలిపారని పిటీషన్‌లో తెలిపారు. ఇప్పుడు రాష్ట్రం విడిపోయినందున వీరిని ఎస్టీల జాబితా నుంచి తొలగించాలని పిటీషన్‌లో కోరారు. 1976కు ముందు వరకు వీరంతా బీసీ-ఏలో ఉన్నారని తెలిపారు.పిటీషనర్ల తరపున ఎంఎన్‌రావు, వికాస్ సింగ్, అల్లంకి రమేష్ వాదించారు. ఎస్టీల్లో ఎవరిని చేర్చాలన్న, తీసివేయాలన్న అధికారం కేవలం పార్లమెంటుకు మాత్రమే ఉంటుందని, లంబాడీల తరుపున రాజీవ్ ధావన్ వాదించారు. ప్రస్తుతం తాము నోటీసులే ఇస్తున్నామని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వానికి, కర్ణాటక, మహారాష్ట్ర, కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

పంచాయతీ ఎన్నికలపై హైకోర్టులో వ్యాజ్యం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలంగాణలో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని, దానికి పూర్తిగా సహాయ, సహకారాలు అందించేలా రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఆదేశాలు జారీ చేయాలని అభ్యర్థిస్తూ హైకోర్టులో వ్యాజ్యం దాఖలైంది. ఈ వ్యాజ్యాన్ని రంగారెడ్డి జిల్లాకు చెందిన బురుకుంట, సతీష్ మరో ముగ్గురు దాఖలు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 243 -బి, 243-ఈ (3) తోపాటు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 నిబంధనల్లోని సెక్షన్ 196(1), 197(1)(3) మేరకు ఎన్నికల ప్రక్రియను చేపట్టేలా ఆదేశాలు జారీ చేయాలని పిటిషనర్లు కోరారు. ఈ వ్యాజ్యంలో ప్రతివాదులుగా తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి, సాధారణ పరిపా లనశాఖ ముఖ్య కార్యదర్శి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని చేర్చారు. ఈ వ్యాజ్యం పై హైకోర్టు మంగళవారం విచారణ జరిపే అవకాశం ఉంది.

సాధారణ సెలవుగా సకల జనుల సమ్మె కాలం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: సకల జనుల సమ్మె కాలాన్ని అర్జితసెలవుకు బదులుగా ప్రత్యేక సాధారణ సెలవుగా పరిగణించడం జరుగుతుందని టీఎస్ఆర్టీసీ తెలియ చేసింది. ఈ మేరకు అంతర్గత ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కార్మికులు సమ్మె కాలానికి వేతనంతో కూడిన సెలవులు పొందే అవకాశాన్ని కోల్పోయారు. 2011 సెప్టెంబర్ 19 నుండి అక్టోబర్ 17 వరకు తెలంగాణలోని గ్రేటర్ హైదరాబాద్, హైదరాబాద్, కరీంనగర్ జోన్లలోని ఆర్టీసీ కార్మిక సంఘాలు సకల జనుల సమ్మెలో పాల్గొన్నాయి. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉద్యోగులతో పాటు ఆర్టీసీ కార్మికులకు సకల జనుల సమ్మె కాలాన్ని వేతనంతో కూడిన సెలవుగా పరిగణిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవల సమ్మె నోటీసు ఇచ్చిన సందర్భంగా ఆర్టీసీ వ్యవహారాలపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సకల జనుల సమ్మె కాలాన్ని ఆర్టీసీ కార్మికులకు కూడా వేతనంతో కూడిన సెలవుగా గుర్తించి 27 రోజులకు వేతనం చెల్లించడానికి అంగీకరించింది. అందుకు విరుద్ధంగా ఆర్టీసీ అంతర్గత ఉత్తర్వులు జారీ చేసింది. సమ్మె కాలం సాధారణ సెలవుగా పరిగణించబడుతుందనే ఉత్తర్వులు వెలువడటంతో కార్మిక సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

కొనసాగుతున్న బార్ కౌన్సిల్ ఓట్ల లెక్కింపు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ జులై 23 నుంచి కొనసాగుతోంది. ఇది మరికొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉంది. ప్రథమ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తయింది. ఈ ఎన్నికల్లో 13 లోపు ఓట్లు సాధించిన ఆరుగురు అభ్యర్థు లు సోమవారం ఎలిమినేట్ అయ్యారు. తొలి ప్రాధాన్యతా ఓట్ల లెక్కిం పు పూర్తయింది. ఈ ప్రక్రియలో విజ యానికి అవసరమైన 600 ఓట్ల(మ్యాజిక్ ఫిగర్)ను పొందిన ఈ ముగ్గురు అభ్యర్థుల్ని తొలి ప్రాధాన్యతా ఓట్లతోనే ఎన్నికైనట్లు ప్రకటించారు. ఆ తర్వాత స్థానాల్లో ఉన్న అభ్యర్థులు, రెండవ ప్రాధాన్యతా ఓట్లతో ఎన్నికకానున్నారు. మిగతా అభ్యర్థుల భవితవ్యం రెండు, మూడు ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాతే తెలుస్తుంది.

సమర యోధుడు మాచినేని కన్నుమూత

అమరావతి, ఆంధ్రప్రభ: ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు, బహుముఖ ప్రజ్ఞాశాలి మాచినేని వేంకటేశ్వరరావు (94) సోమవారం విజయవాడలోని ఆయన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. జాతీయోద్య మంలో చురుకైన పాత్ర పోషించిన మాచినేని బాల్యంలోనే జాతీయభావాలతో పాటు కళా, సాంస్కృతిక రంగాలలో ఆసక్తిని పెంపొందించుకుని ఆటు పిమ్మట బహుముఖీ నమైన వ్యక్తిత్వాన్ని సంతరించుకున్నారు. ముఖ్యంగా కవిగా, జానప ద కళాకారుడిగా, మధుర గాయకుడిగా, అద్భుత రంగస్థల నటుడిగా,ఆధునిక నాటక రంగానికి మార్గదర్శకుడిగా మాచినేని విశేష సేవలు అందించారు. ఐదు దశాబ్దాలకు పైగా వెయ్యికి పైగా బుర్ర కథలు చెప్పి జానపద కళారంగంలో తనకంటూ ప్రత్యేక ముద్రను వేసుకున్నారు. ఆలనాటి మేటి హిందీ చలనచిత్ర నటుడు పృధ్వీరాజ్ కపూర్ చేతుల మీదుగా ఉత్తమ రంగస్థల అవార్డును అందుకున్న మాచినేని వేంకటేశ్వరరావు మృతి పట్ల కళారంగానికి చెందిన పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేసి,ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

వ్యవస్థీకృత నేరంగా ట్రాఫికింగ్

• డీజీపీ మహేందర్ రెడ్డి



హైదరాబాద్, ఆంధ్రప్రభ: ట్రాఫికింగ్ అనేది వ్యవస్థీకృత నేరంగా మారిందని, దీన్ని సమూలంగా నిర్మూలించా లంటే శిక్షల శాతం పెరగాల్సిన అవసరం ఉందని డీజీపీ మహేందర్ రెడ్డి అన్నారు. ప్రపంచ యాంటీ ట్రాఫికింగ్ డేను పురస్కరించుకుని ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ రూపొందించిన నివేదికను డీజీపీ సోమవారం విడుదల చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, మహిళల అక్రమ రవాణా, వేధింపులు, బాలికలపై అఘాయిత్యాలు తదితర కేసులలో దర్యాప్తు ముఖ్యమని, ఇందుకోసం సాంకేతికతను వినియో గించుకోవాలన్నారు. సాంకేతికత ఆధారంగానే శిక్షలు అధికంగా పడుతాయన్నారు. ఈ కోణంలోనే సిబ్బందికి శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. గతంలో తాను హైదరాబాద్‌లోని దక్షిణ మండలం డీసీపీగా పని చేసిన సమయంలో మహిళల అక్రమ రవాణాలో పట్టుబడ్డ వారికి శిక్షపడేలా దర్యాప్తు జరిపి కోర్టులో ప్రవేశపెట్టామన్నారు. ఈ సమావేశంలో అదనపు డీజీ జితేందర్, టీఎస్‌పీఏ డైరెక్టర్ సంతోష్ మెహ్రా, ఆర్గనైజేషన్స్ అదనపు డీజీ రాజీవ్‌రతన్, ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సునీతా కృష్ణన్, సీఐడీ డీజీ గోవింద్‌సింగ్, ఐజీ స్వాతిలక్రా పాల్గొన్నారు.